గలగల పారే సెలయేరులలో
సరిగమలున్నయి చూడు
జలజల దూకే జలపాతంలో
సంగీతముంటుంది చూడు

౧. రాతి లోని రసహృదయం
చాటుతుంది జలపాతం
కడలి లోని వలపు పొంగు
తెలుపుతుంది ప్రతి కెరటం

౨. మోడు బ్రతుకులో చిగురు కోరికలు
ఆమని చూసేను చూడు
మూగమనసులో వలపు వీణియలు
మ్రోయించి ఒకసారి చూడు

౩. పూలనడిగితే చెపుతాయి
గాలికి కూడా వలపుందని
గాలినడిగితే చెపుతుంది
పెదురుబొంగులో గానముందని